W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

11-2-2026





## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం

ఈ నెల 25 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి(డీఐఈవో) కె.రవి బాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న ప్రాక్టికల్స్ పరీక్షలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రయోగ పరీక్షలను పర్యవేక్షించారు.

03





# సమరానికి సర్వం సిద్ధం!

- నేడు ఓటింగ్ ప్రక్రియ
- బూతులలో ఏర్పాట్లు పూర్తి
- సామాగ్రితో తరలి వెళ్లిన సిబ్బంది
- కేంద్రాల వద్ద రక్షణ చర్యలు
- 13న ఓట్ల లెక్కింపు
- లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు

05



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఇల్లందు అశ్వరావు పేటలో బుధవారం జరగనున్న ఎన్నికలకు అధికారులు సర్వసిద్ధం చేశారు. మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 106 వార్డులు ఉండగా, 1,85, 348 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 వార్డులకు గాను1,34,775 మంది ఓటర్లు, అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు గాను16, 850 మంది ఓటర్లు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులకు గాను--33,723 మంది ఓటర్లు ఉన్నారు.



07

## ఫోన్ ట్యాపింగ్ మహా పాపం

- ఇప్పటికీ జరుగుతోంది
- బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు
- ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం
- పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం
- 80 శాతం పైగా స్థానాలు
- కైవసం చేసుకోవడం ఖాయం
- మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు



02

ఓటు వేసే ముందు బిఆర్ఎస్

## అభివృద్ధి పనులు ఆలోచించండి

**మాజీ ఎమ్మెల్యేఉపేందర్రెడ్డి**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని కోరుతున్నాను. మన బిఆర్ఎస్ - సీపీఎం కూటమి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మనవి చేస్తున్నాను."

# జాతీయ నులిపురుగుల దినోత్సవం

## చిన్నారులకు అవగాహన కార్యక్రమాలు




**మణుగూరు, మహా:** జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 10వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మణుగూరు ఆధ్వర్యంలో పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మంగళవారం నులిపురుగులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం ప్రాముఖ్యతను వివరించారు. శివలింగాపురం ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ సునీల్ విద్యార్థులకు సరైన హ్యాండ్ వాష్ టెక్నిక్స్, పరిశుభ్రత పాటించడం ద్వారా నులిపురుగుల నుంచి ఎలా రక్షించుకోవచ్చో అవగాహన కల్పించారు. నులిపురుగులు ప్రధానంగా పరిశుభ్రత లోపం, కలుషిత నీరు, మురికైన ఆహారం వలన పిల్లల్లో వ్యాప్తి చెంది రక్తహీనత, పోషక లోపం, శారీరక, మానసిక వృద్ధి లోపాలకు కారణమవుతాయని తెలిపారు. క్రమం తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ఎంతో అవసరమని సూచించారు. అదేవిధంగా బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా, రక్తహీనత, పోషక లోపాలు, మాతృ మరణాల ప్రమాదం పెరుగుతాయని, బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తెమ్మ, జానకి, రాంప్రసాద్, కృష్ణ, నాగజ్యోతి, ప్రసన్న, తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసే ముందు బిఆర్ఎస్ అభివృద్ధి పనులు ఆలోచించండి



## మాజీ ఎమ్మెల్యే ఉపేందర్రెడ్డి

**ఏదులాపురం మున్సిపాలిటీ, మహా:** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని కోరుతున్నాను. మన బిఆర్ఎస్ – సీపీఎం కూటమి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మనవి చేస్తున్నాను." అభివృద్ధిని చూసి ఓటు వేయండి "గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పాలేరు నియోజకవర్గం లో ఏ విధంగా అభివృద్ధి చేసిందో మీ కళ్ల ముందే కనపడుతుంది.సాగునీరు, మౌలిక వసతులు మరియు సంక్షేమ పథకాల అమలులో మనం ఆదర్శంగా నిలిచాం. ప్రజలు ఓటు వేసే ముందు ఆనాటి అభివృద్ధిని, నేటి పరిస్థితులను బేరీజు వేసుకోవాలి." కూటమి విజయం – ప్రజా విజయం "ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే బిఆర్ఎస్ – సీపీఎం కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి.మన కూటమి అభ్యర్థుల గెలుపుతోనే స్థానిక సంస్థల్లో పారదర్శకమైన పాలన సాధ్యమవుతుంది.కేవలం మాటలతో సరిపెట్టే వారికి కాకుండా, చేతల్లో చూపించే మన అభ్యర్థులకే మీ మద్దతు తెలపాలనీ కోరారు.ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శ: "ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. అభివృద్ధి కుంటుపడింది.రేపు జరగబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీ ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి,మన కూటమి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను."

# శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ సన్మానించిన తహసిల్దార్



**మహా దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో నూతనంగా ఎన్నుకోబడిన ఆలయ కమిటీ చైర్మన్ బైరెడ్డి సతీష్, కమిటీ సభ్యులను దుమ్ముగూడెం మండల తాహసిల్దార్ అశోక్ కుమార్ అభి నందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన కమిటీ వారుకి తెలుపుతూ.. ముత్యాలమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్ కమిటీ సభ్యులు కృషి చేయాలని ఆలయానికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నా వంతు సహకారం తప్పకుండా అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.అనంతరం తాహసిల్దార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామస్తులు దల్లి వేణు,ముసలి రాంబాబు, అల్లాడి మంగపతి, పెద్ది ముత్యాలరావు, త్రినాథ్, కర్రి బుజ్జి ,ప్రేమ్ పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో నులిపురుగు దినోత్సవం

**మహా,దుమ్ముగూడెం:** మండల పరిధిలోని దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగు దినోత్సవ కార్యక్రమం ప్రిన్సిపల్ కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించారు. దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పుల్లారెడ్డి ఆదేశాల మేరకు హెల్త్ సెంటర్ ఏఎన్ఎం కే కరుణ కే వీరభద్రమ్మ పాల్గొని విద్యార్థులకు నులిపురుగు నిర్మూలన కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంచి ఆహారం తీసుకుంటూ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ కాంపిటీషన్ అండర్ 18 విభాగంలో దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పాల్గొన్న పూసం ప్రగ్నిధ జవాలింగ్ త్రో విభాగంలో మొదటి స్థానం నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్స్ సాధించిన పూసం ప్రగ్నిధ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇన్చార్జ్ మల్లెల శ్రీనివాస్ రావు అధ్యాపక అద్యపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.





# ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాలలో కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో మహిళ నాయకురాలు పసుపులేటి శ్రీలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి వీరభద్రం, జెర్రిపోతుల సత్యనారాయణ, యం. వెంకన్న. కురాకుల నాగేశ్వరరావు. పసుపులేటి ఉపేందర్, సుభాన్, కాసాని సతీష్, దోసపాటి శేఖర్. కడియాల నరేష్,. పాకనాటి కన్నారెడ్డి, మందడి నాగశ్రీను, ఉల్లోజి ప్రభుదాసు, మేకల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంను వినియోగించుకోవాలి

**నేలకొండపల్లి, మహా:** సమాచార హక్కు చట్టం ను వినియోగించుకోవాలని ఆర్టీఐ కమీషనర్ పీ.వీ.శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మంగళవారం చట్టం పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...చట్టం వలన ఉపయోగాలను పొందాలని సూచించారు. అందుకు ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమాచారం అడగటం ద్వారా బాధ్యతయుతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు. పలువురు వివిధ సమస్యల పై వినతి పత్రాలను అందించారు. ఆర్టీఐ ద్వారా అడిగిన సమాచారం ను పూర్తిగా ఇవ్వటం లేదని జీ.సత్యనారాయణ, పసుమర్తి శ్రీనివాస్ లు కమీషనర్ కు వినతి పత్రం ను అందించారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం కమీషనర్ ను మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్ తదితరులు ఘనంగా సన్మానించారు.



FOLLOW: @ANNTELUGU
11-2-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం

- జిల్లాలో 66 కేంద్రాలు...35,188 మంది విద్యార్థులు
- విజయవంతంగా ముగిసిన ప్రాక్టికల్స్ పరీక్షలు
- జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు



**నేలకొండపల్లి, మహా:** ఈ నెల 25 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి(డీఐఈవో) కె.రవిబాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న ప్రాక్టికల్స్ పరీక్షలను మంగళవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. విద్యార్థుల ప్రయోగ పరీక్షలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...జిల్లా లో ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు . తెలిపారు. ఈ నెల 25 నుంచి మార్చి 18 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 66 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 35,188 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. అందులో మొదటి సంవత్సరం 17,467, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17, 721 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. పరీక్ష ప్రశ్నాపత్రాలను 17 పోలీస్ స్టేషన్లలో భద్రపరచునున్నట్లు తెలిపారు. ఎస్కార్ట్ మధ్య పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించే ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ప్రతీ కేంద్రంలో సీసీ కెమేరాల నడుమ పరీక్షలు జరుగుతాయని అన్నారు. 550 మంది ఇన్విజిలేటర్ల ని నియమించినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ముగిసే వరకు జిరాక్స్ కేంద్రాలు తీస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాల్టిక్కెట్లు ను విద్యార్థులు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చునన్నారు. మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జంబ్లింగ్ విధానం లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్స్ బుధవారం తో పూర్తి కానున్నట్లు తెలిపారు. జిల్లా అంతటా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా ముగిసినట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో నేలకొండపల్లి కాలేజీ ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు ఉన్నారు.

## కార్మికులను బానిసలుగా మార్చేందుకే లేబర్ కోడులు

**బూర్గంపహాడ్ మహా:** కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మికులకు ఉన్న హక్కులను కట్టు బానిసలుగా మారుస్తాయని సిఐటియు జిల్లాఅధ్యక్షులు పేర్కొన్నారు. కనీసవేతనంరోజుకి178/- రూపాయలుగానిర్ణయించారని నెలకు4600 –తో కార్మికుడి కుటుంబం ఎలా బ్రతుకుతుందని సీఐటీయూ ప్రశ్నించింది. కార్మికులకు రోజు వేతనం 178 రూపాయలు నిర్ణయించిన ప్రభుత్వం ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులకు మాత్రం నెలకు రెండు నుంచి నాలుగు లక్షల రూపాయలు ఎలా నిర్ణయిస్తున్నారని ప్రశ్నించారు. ఈ లేబర్ కోడుల వల్ల కార్మికుడికి వేతన భద్రత కరువవుతుందని కనీస వేతనాలు పొందే హక్కు లేకుండా పోతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి పేర్కొన్నారు. కనీస వేతనాలు నిర్ణయించే పద్ధతికే లేబర్ కోడ్ ల లో తిలోదకాలు పలికారని సిఐటియుతెలిపింది. లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీన జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆద్వర్యలో ఐటీసీ వివిధ విభాగాల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కలుసుకొని సమ్మె ప్రచారాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా గేట్ వరేటింగ్ లోబ్రహ్మచారి. మాట్లాడుతూ బీజేపీ తెచ్చిన లేబర్ కోడలు వల్ల పనిగంటలు ఎనిమిది గంటల నుండి 12పెంచుకునే అవకాశాన్ని యజామాన్యాలకు కల్పించారని, అదనపు పని గంటలకు ఓటి విధానాన్ని రద్దు చేశారని దీనివల్ల కార్మికుల శ్రమను



ఇష్టానుసారంగా దోచుకోవడమే తప్ప ఎటువంటి రక్షణ ఉండదని సిఐటియు పేర్కొన్నది. 50 మంది కంటే తక్కువ మంది కార్మికుల పనిచేసే ఏ కాంట్రాక్టర్ ప్రభుత్వం నుండి లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేకుండా లేబర్ కోడులు నిర్ణయించారని దీనివల్ల కాంట్రాక్టు కార్మికులకు ఎటువంటి చట్టబద్ధత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం ఐ టి సి పి ఎస్ పి డి కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి పాషా యూనియన్ నాయకులు బత్తుల గోపాలరావు లక్ష్మి నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు



## నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలి

### బిజెపి మండల అధ్యక్షుడు కంద్రపు త్రినాథ్ రెడ్డి

**మహా దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలంలో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని బిజెపి దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కంద్రపు త్రినాథ్ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు.మండలంలోని పలు గ్రామాలలో నిర్మాణాలు చేపడుతున్న సిసి రోడ్లలో నాణ్యత లోపించిందని, వాటర్ ప్యూరిఫైయింగ్ సరిగ్గా చేయడం లేదని ఆరోపించారు. అలాగే పాత మారేడుబాక గ్రామంలో సీసీ రోడ్డు వేసి 15 రోజులైనా వాటరింగ్ చేయడం లేదు కాంట్రాక్టర్ సంబంధించిన మనిషిని అడిగితే మాకు ఏం సంబంధం లేదని చెప్తున్నారు సంబంధిత శాఖ అధికారులు రోడ్లను పరిశీలించి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని మండలంలో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణాలను నాణ్యతతో నిర్మాణాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కురసం కోటేశ్వరరావు, కుర సం చందు, తెల్లం బాబురావు కోసం వెంకటేష్ కురసం మోహన్ జామకాయ శ్యామ్ తెల్లం బాలయ్య కూరసం వీరయ్య మర్మం బాబురావు పోడియం నరసింహారావు పొడియం కృష్ణ కురసం కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వాహనాల వేగం, దుమ్ము, కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలి

**మణుగూరు, మహా :** మణుగూరు పట్టణంలోని కాళీమాత ఏరియా, గాంధీనగర్ ప్రాంతాల్లో సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు లారీలు జనావాసాల మధ్య అతివేగంగా ప్రయాణించడం వల్ల తీవ్ర దుమ్ము, ధూళి కాలుష్యం ఏర్పడుతోందని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పట్టణానికి చెందిన గడ్డం రాము ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం సింగరేణి యాజమాన్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బొగ్గు రవాణా చేసే ప్రతి లారీపై తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై అలాగే సి.ఎస్.పి కాటా పరిసరాల్లో భారీ వాహనాలను క్రమపద్ధతి లేకుండా నిలుపుదల చేయడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. లారీల వల్ల ఎగిసిపడుతున్న దుమ్ము నేరుగా ఇళ్లలోకి చేరి చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జనావాసాల మధ్య వాహనాల అతివేగం ప్రాణాపాయ పరిస్థితులను సృష్టిస్తోందన్నారు. భారీ వాహనాల వేగాన్ని కఠినంగా నియంత్రించాలని, దుమ్ము రేగకుండా ప్రధాన రహదారిపై, కాటా ప్రాంతాల్లో క్రమం తప్పకుండా నీటిని చల్లించాలని కోరారు. అలాగే రహదారులపై వాహనాలు నిలపకుండా భారీ వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తన వినతిపై సింగరేణి అధికారులు సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.





## జడ్పీహెచ్ఎస్‌కి కంప్యూటర్ బహుకరణ

**జూలూరుపాడు, మహా:** మండల పరిధి గుండెపుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి ఐటిసి, ప్రథం ఫౌండేషన్ వారి సౌజన్యంతో కంప్యూటర్ ను బహూకరించినట్లు జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రాం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు పాఠశాలలో విద్యార్థులకు ఫ్యూ లెవెల్ క్యాంప్ నిర్వహించి వారి తెలివితేటలను ను పరీక్షించి, శిక్షణ అందించినట్లు తెలిపారు. సోలార్ రంగం గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించి, వారిచే ప్రాజెక్ట్ వర్క్ చేపించినట్లు తెలిపారు. భవిష్యత్తు ఉపయోగాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన పెంపొందించేందుకు పాఠశాలకు ఉచితంగా కంప్యూటర్ ను బహుకరించామని అన్నారు. పాఠశాలకు ఉచితంగా కంప్యూటర్ ను అందజేసిన ఐటిసి, ప్రథం ఫౌండేషన్ వారికి పాఠశాల హెచ్ఎం మంగ వేణి, అధ్యాపక బృందం తోపాటు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కోఆర్డినేటర్ శ్రీహరి సింగ్, ఎక్స్పర్ట్ క్రిస్టల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నం కేసులో ట్విస్ట్



**మణుగూరు, మహా:** మణుగూరు పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన భారీ వాహనాల కమాన్ కట్టల మెకానిక్ అడ్డగార్ల సురేష్ ఆత్మహత్యాయత్నం కేసులో కీలక మలుపు తిరిగింది. ఇటీవల ఒంటికి నిప్పంటించుకుని తీవ్ర గాయాలపాలైన సురేష్ ను తొలుత భద్రాచలం ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మంగళవారం కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. హైద్రాబాద్‌లో చికిత్స పొందుతున్న సురేష్ మేజిస్ట్రేట్ ఎదుట తన మరణ వాంగ్మూలం ఇచ్చినట్లు తెలిసింది. ఈ వాంగ్మూలంలో ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను వివరించినట్లు సమాచారం. ఇదే అంశం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి తీవ్ర చర్చకు దారి తీస్తోంది. అయితే, సురేష్ విడుదల చేసిన ఓ వీడియోలో తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడలేదని స్పష్టంగా చెప్పాడు. మాట్లాడాల్సిన పని ఉందంటూ కొందరు వ్యక్తులు పిలిపించి, తనకు నిప్పంటించారు అంటూ సంచలన ఆరోపణలు చేశాడు. ఇందుకు బాధ్యులైన వ్యక్తుల పేర్లను కూడా పేర్కొనడంతో విషయం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. సురేష్ వాంగ్మూలం ఆధారంగా అక్కడికక్కడే కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వాంగ్మూలంలో పేర్కొన్న అంశాలు, సంబంధిత వ్యక్తులపై పూర్తి ఆధారాలు విచారణలో వెలుగులోకి వచ్చే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పేర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. కేసు నమోదు అయిందని, సమగ్రంగా విచారణ చేపడతామని మణుగూరు సీఐ నాగబాబు తెలిపారు.

## సరోజ వృద్ధాశ్రమంలో యువ నాయకుడు వేణు జన్మదిన వేడుక



**మహా దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉబ్బ వేణు జన్మదిన వేడుకలను భద్రాచలం సరోజ వృదా శ్రమంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి వృద్ధులకు పండ్లు,భోజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ, ఎటపాక జడ్పిటిసి ఉబ్బ సుస్మిత ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట రమేష్, శీలం దుర్గ, కల్లూరి వెంకటేష్, కుర్సం ప్రవీణ్ ,పొంది రాజ్ కుమార్, వాకే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పాఠశాల ఆవరణలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి పంపిణీ స్వీకరణ ప్రక్రియలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్‌పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే సిబ్బందికి తాగునీటి వసతి వైద్య శిబిరం అల్పాహారం భోజన వసతి షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేదా గందరగోళానికి తావులు లేకుండా చెక్‌లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ హెచ్చరించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అలాగే పోలింగ్ సామగ్రి ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత ఎన్నికల అధికారులు రెవెన్యూ పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్పీఎల్ విజేతగా పాల్వంచ

**మణుగూరు, మహా:** యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడాకారులకు పోలీస్ శాఖ సహకారం ఎప్పుడూ ఉంటుందని మణుగూరు సీఐ పాటి నాగబాబు స్పష్టం చేశారు. గత ఎనిమిది రోజులుగా మణుగూరు పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ మైదానంలో నిర్వహించిన ఎల్పీఎల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో పాల్వంచ జట్టు విజేతగా నిలవగా, మణుగూరు జట్టు రన్నర్స్‌గా నిలిచింది. విజేతగా నిలిచిన పాల్వంచ జట్టుకు రూ.30 వేల నగదు బహుమతి, రన్నర్స్‌గా నిలిచిన మణుగూరు జట్టుకు రూ.20 వేల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను సీఐ నాగబాబు, తహశీల్దార్ అద్దంకి నరేశ్ లు కలిసి అందజేశారు. అలాగే టోర్నమెంట్‌లో ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా ఉదయ్, ఉత్తమ బౌలర్‌గా నిఖిల్ అవార్డులు దక్కించుకున్నారు. విజేతలు, రన్నర్స్‌కు అందజేసిన ప్రైజ్ మనీని నవీన్ బాబు అందించినట్లు నిర్వాహకులు ఉమ, శశి, నాగరాజులు తెలిపారు. కాగా, విన్నర్స్ ట్రోఫీని మణుగూరు నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీ రామారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్, కార్యదర్శి మూర్తి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు పొనగంటి కృష్ణ, నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు ఆర్ రామ్మూర్తి, యాదగిరి గౌడ్, గోల్డ్ షాప్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సమరానికి సర్వం సిద్ధం..!

- నేడు ఓటింగ్ ప్రక్రియ
- బూతులలో ఏర్పాట్లు పూర్తి
- సామాగ్రితో తరలి వెళ్లిన సిబ్బంది
- కేంద్రాల వద్ద రక్షణ చర్యలు
- 13న ఓట్ల లెక్కింపు
- లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు



భద్రాద్రి బ్యూరో, మహా: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఇల్లందు అశ్వరావుపేటలో బుధవారం జరగనున్న ఎన్నికలకు అధికారులు సర్వసిద్ధం చేశారు. మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 106 వార్డులు ఉండగా, 1,85,348 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 వార్డులకు గాను--1,34,775 మంది ఓటర్లు, అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులకు గాను--16,850 మంది ఓటర్లు, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులకు గాను--33,723 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 90 పోలింగ్ లొకేషన్లలో 288 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. వీటిలో 49 సున్నితమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడం జరిగింది. అయితే ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 4 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 345 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,036 మంది ఇతర పోలింగ్ అధికారులు (రిజర్వ్‌తో కలిపి) నియమించారు. అదేవిధంగా 48 మంది రిటర్నింగ్ అధికారులు, 48 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించారు, కౌంటింగ్ సిబ్బందిని ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ నిర్వహణ కోసం జిల్లాలో మూడు కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి నోటిఫై చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాల, ఇల్లందు మున్సిపాలిటీకి సింగరేణి కమ్యూనిటీ హాల్ (24 ఏరియా), అశ్వరావుపేట మున్సిపాలిటీకి వ్యవసాయ కళాశాల, అశ్వరావుపేటలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంగణాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు కూడా సిద్ధం చేశారు. బ్యాలట్ బాక్సులు, బ్యాలట్ పేపర్లు సహా ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.



### ఎన్నికల ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ

ఎన్నికల ప్రక్రియపై పర్యవేక్షణ కోసం ఎంచుకున్న పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ పాటిల్ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 31 జోనల్ అధికారులు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 10 స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్(ఎస్ఎస్టీలు) ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ నిబంధనలు అమలులో ఉన్నాయని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ జరిగే మున్సిపాలిటీ ప్రాంతాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి అర్హత కలిగిన ఓటరు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగస్వాములవ్వాలని ఆయన కోరారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికార యంత్రాంగం సమన్వయంతో సహకరించి మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.



## ఆర్థిక వారోత్సవాలు

**తల్లాడ, మహా):** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో మంగళవారం బ్యాంక్ అప్డేషన్, రియాక్టివేషన్, కేవైసీలపై ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీధర్ రాజు సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ వారు మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కౌన్సిలర్ శ్రీనివాస్ రావు, నాగరాణి, సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ కేవైసీ ఆర్ ఈ కేవైసీ సికేవైసీ ఈ కేవైసీలు అకౌంట్ అప్డేషన్ చేసుకోవాలని మరియు ఖాతాదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, ధనవంత్రి జీవన్ జ్యోతి సురక్ష బీమా యోజన సుకన్య సమృద్ధి యోజన అటల్ పెన్షన్ యోజన రూపే కార్డుల గురించి అవగాహన కల్పించారు, ఇన్సూరెన్స్ చేయడం ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా 10 లక్షలు వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి, పంచాయతి కార్యదర్శి ఎస్.కె సిద్దిక్ మియా, ఉపసర్పంచ్ యశోద, వార్డుసభ్యులు, అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు, బ్యాంకు కౌన్సిలర్లు ఖాతాదారులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు మణుగూరులో జేఏసీ పిలుపు

**మణుగూరు, మహా :** ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మొత్తం సమ్మెలో పాల్గొనాలని మణుగూరులో అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడులు, విద్యుత్తు సవరణ చట్టం--2025, విబిజీ రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో 100 శాతం విదేశీ పెట్టుబడుల అనుమతిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించిన 29 చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చిందని విమర్శించారు. మంగళవారం కొండాపురం సిఎస్పి, కేపీయూజీ, జీఎం ఆఫీసుల్లో నిర్వహించిన గేట్ మీటింగ్‌లలో జేఏసీ నాయకులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వై.రంగోపాల్, ఆవుల నాగరాజు, ఐఎన్‌టీయూసీ నాయకులు వి.కృష్ణంరాజు, షేక్ అబ్దుల్ రవూఫ్, సీఐటీయూ నాయకులు వి.వెంకటరత్నం, నరేష్, టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి వెంకట్, మస్తాన్, ఐఎఫ్‌టీయూ నాయకులు ఏ.చంద్రం, మంగీలాల్‌తో పాటు సింగరేణి, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి : టిఎన్టియుసి..**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 12న చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టిఎన్టియుసి నేత మేదరమెట్ల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం మణుగూరు ఏరియాలోని గనులలో కార్మికులతో సమావేశం నిర్వహించి తమ యొక్క ఉద్దేశాన్ని కార్మికులకు వివరించారు. కార్మిక వర్గం ఎన్నో ప్రాణ త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## మానవత్వం చాటుకున్న ఉపసర్పంచ్



**బూర్గంపహాడ్ మహా:** ఓ మహిళ ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న ముదిరాజ్ రక్త దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.భద్రాచలం ప్రభుత్వ వైద్యశాల లో ఆపరేషన్ నిమిత్తం చికిత్స పొందుతున్న బొర్ర సరోజినీ అనే మహిళకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సన్నిహితుల ద్వారా రక్తం కావాలని తెలియజేయడంతో తక్షణమే స్పందించి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మహిళ బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. బూర్గంపహాడ్ గ్రామంలో ఉప సర్పంచ్ గా సేవలు అందించటంతో పాటు మానవత్వాన్ని చాటుకున్న ఉపసర్పంచ్ గుండె వెంకన్న ముదిరాజ్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీజీవో



**భద్రాచలం మహా:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవో) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డైరీ--2026 ఆవిష్కరణ కార్యక్రమం సోమవారంనాడు భద్రాచలం హరిత హోటల్‌లో జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముందుగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అతిథులు, ఆహ్వానితులను ఆకట్టుకుంది. వారి ప్రతిభను అభినందిస్తూ ముఖ్య అతిథి చిన్నారులకు శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి ప్రశంసించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గారి సమర్థవంతమైన పర్యవేక్షణలో జిల్లాలోని అన్ని విభాగాల గెజిటెడ్ అధికారులు తమ వృత్తిపరమైన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, టీజీవో అసోసియేషన్‌కు బలమైన వెన్నుదన్నుగా నిలుస్తున్నారని అన్నారు. అలాగే అసోసియేషన్‌ను మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు జిల్లా కార్యవర్గం చురుకైన పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు, టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్, డైనమిక్ లీడర్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక బకాయిలను ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తున్నదని తెలిపారు. మెడికల్ బిల్స్, సప్లిమెంటరీ బిల్స్‌ను పెండింగ్ లేకుండా క్లియర్ చేస్తున్నదని, అలాగే సరెండర్ లీవ్స్, గ్రాట్యుటీ, పెన్షనర్స్ బెనిఫిట్స్ వంటి అంశాలను ప్రస్తుతం నెలకు విడుదల చేస్తున్న రూ.750 కోట్లను రూ.1500 కోట్లకు పెంచి వీలైనంత త్వరగా పూర్తిగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీజీఈజేఏసీ ద్వారా డిమాండ్ చేసినట్లు వెల్లడించారు.

## ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కారేపల్లి, మహా** రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబురీ దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక సినిమహల్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రజాసేవలో నిరంతరం మమేకమై పని చేస్తున్న వ్యక్తి అని కొనియాడారు..పొంగులేటి శ్రీనన్న కు కుడి బుజం వలె ఉంటూ ఉమ్మడి జిల్లా ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటు అందులో భాగంగా కారేపల్లి ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించే మంచి మనసున్న నాయకుడు దయాకరన్న అని అన్నారు ఆయన పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు ఈ.కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి కాంగ్రెస్ నాయకులు సురేందర్ మానియార్ . తోగర శ్రీను వార్డ్ మెంబెర్స్ అదెర్ల అంజయ్య. మేకల కుమార్ లుఇమ్మడి సీతారాములు.శ్రీను రెడ్డి. తురక రాంబాబు. సోమందుల వెంకన్న.కంపాటి రవి.చెవుల లక్ష్మీ నారాయణ.పూనం వెంకటేశ్వర్లు.లక్ష్మీనారాయణ.మద్దేబోయిన మల్లేష్.ఆవుల సాగర్ తదితరులు పాల్గొన్నారు

# ఓటుకు.. ఖరీదు..!

- గల్లీలో దావత్ లు
- జోరుగా మటన్ చికెన్ పంపిణీ
- మద్యం ప్రియులకు మందు పంపిణీ
- మధ్యాహ్నం నుండి రాత్రి వరకు పంపకాలు



**భద్రాద్రి బ్యూరో, మహా:** ఓటు ఖరీదైంది.. అభ్యర్థుల స్థాయిని బట్టి ఓట్లకు ఖరీదు కట్టారు.. స్లిప్పులు చూపించండి డబ్బులు తీసుకోండి.. ఓటు పలానా గుర్తుపై వేయండి అంటూ కొందరు అభ్యర్థుల అనుచరులు జోరుగా డబ్బు పంపకాలతో పాటుగా చికెన్ మటన్ సైతం పంపిణీ చేశారు. మద్యం ప్రియులకు మద్యం బాటిళ్లు ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార పర్వం ముగిసిన వెంటనే ఓటర్ల ప్రలోభాలకు తెరలేపారు. బుధవారం ఓటింగ్ ప్రక్రియ ఉండడంతో దీనిని దృష్టిలో పెట్టుకొని మంగళవారం కొందరు అభ్యర్థుల అనుచరులు ఓటర్లకు డబ్బు పంపకాలు చేశారు. కొన్ని డివిజన్లో ఓటుకు 500 నుండి 2000 వరకు ఇచ్చారు. మద్యం ప్రియులకు మాత్రం మందును పంపిణీ చేశారు. ఒక ఇంటిలో ఎన్ని ఓటర్ స్లిప్పులు ఉంటే వాటికి ఖరీదు కట్టి డబ్బులను ఓటర్ల చేతికి అందించారు. కొన్నిచోట్ల దావత్ విందులు జరిగాయి. ఇలా రకరకాలుగా ఆ పార్టీల అభ్యర్థుల అనుచరులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. ఈ పంపకాల వ్యవహారం భద్రాద్రి జిల్లా కేంద్రంలో చర్చనీయంశంగా మారింది. ఇదిలా ఉండగా ఇల్లందు అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో కూడా ఓటర్లకు సైతం డబ్బు పంపకాలు జరిగినట్లు ప్రచారం జరిగింది. ఏది ఏమైనప్పటికీ ఎన్నికల సమరం డబ్బుతో కూడుకున్నదని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

# 28 డివిజన్లో కాంగ్రెస్ వైపే ఓటర్లు

## అభ్యర్థి గెలుపు ఖాయం అంటున్న ప్రముఖులు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ బిజెపి ఇతర పార్టీ అభ్యర్థులు రంగంలో ఉన్న విషయం తెలిసిందే. అభ్యర్థులంతా పోటా పోటీగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచార నేపథ్యంలో కాంగ్రెస్ వైపే గాలివీస్తుం దని కొంతమంది ప్రముఖులు బహిరంగంగా చర్చించుకోవడం విశేషం. ఇదిలా ఉండగా కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీలో ఉన్న జల్లి శ్రీలక్ష్మి వైపే పలువురు ఓటర్లు మొగ్గు చూపుతున్నట్లుగా తెలుస్తోంది. మహిళా అభ్యర్థి అయిన తనకు ఒక ఛాన్స్ ఇవ్వాలని అభ్యర్థించడంతో పాటు ఆమె స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలవ డం జరిగింది. దీంతో ఈసారి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని ఆలోచనలో పలువురు ఓటర్లు ఉన్నట్లుగా స్పష్టంగా కనిపిస్తుంది. 28వ డివిజన్ రైటర్ బస్తి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థిని గెలిపించాలని ఆలోచనలో పలువురు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని మంగళవారం ప్రచారం జరగడం గమనార్హం.

# రంజాన్ మాసానికి స్వాగతం




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పవిత్ర రంజాన్ మాసానికి స్వాగతం పలుకుతూ రామవరం రుద్రంపూర్ జమాతే ఇస్లామి హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం రామవరం అల్ హుదా ఇస్లామిక్ సెంటర్ లో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సఫూర మాట్లాడుతూ మనిషిని మనిషిగా మంచి మానవత్వపు విలువలు కలిగి వారిగా మల్చడం కోసం సృష్టి కర్త అల్లాహ్ ఉపవాసాలు తప్పని సరి చేసాడని ఉపవాసాల అసలు ఉద్దేశం అల్లాహ్ యెడల భయభక్తులు జనింపజేయడమే అని అన్నారు. రుద్రంపూర్ రామవరం అధ్యక్షురాలు మాట్లాడుతూ మానవాళి మార్గదర్శి మానవ జీవిత మర్మాన్ని వివరించే దైవఅవాదేశాల గ్రంథం ఖుర్ఆన్ అవతరించిన నెల రంజాన్ నెల అని, ఆకలి అంటే ఏమిటో తెలుసుకుని సమాజంలోని పెదసాదల పట్ల సానుభూతి వ్యక్తం చేసే శిక్షణ గరిపే మాసం అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ మహా పాపం

- ఇప్పటికీ జరుగుతోంది • బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు
- ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం
- పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం
- 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం
- మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు



భద్రాద్రి కొత్తగూడెం/ఖమ్మం, మహా: రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం..**

ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారని ఇది అక్షరాలా నిజమని ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఎవరు సూత్రధారులు..? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు..? అనేది బయటకు తీస్తామన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

**మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం పైగా సీట్లు కాంగ్రెస్ వే..**

బుధవారం జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుందిని అన్నారు.

### అభివృద్ధికి పెద్ద పీట...

**గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ.8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 'వరి వేస్తే ఉరి' అన్న కాలం పోయి ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.**

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీల సాధన కోసం ఉద్యమం తప్పదు



**నేలకొండపల్లి, మహా:** తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల సాధన కోసం ఉద్యమం తప్పదని తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జీ గోపగాని శంకర్రావు కోరారు. కోదండరామ్ పర్యటన ను విజయవంతం చేయాలని కోరుతూ మండలం లో మంగళవారం వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 12 న నేలకొండపల్లి లో పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం కు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కావునా సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు, తీగ రాములు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి జాతర



**మహా దుమ్ముగూడెం:** మండల పరిధిలోని అచ్చుతాపురం గ్రామంలో గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామరాజు, సర్పంచ్ రవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్వీకుల నుండి తరతరాలుగా వస్తున్న ముత్యాలమ్మ తల్లి గ్రామ దేవత ఆశీస్సులతో గ్రామ అభివృద్ధి ప్రజల శ్రేయస్సు మరింత పెరగాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు రాజు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు పోటీలలో రాణించాలి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మహా:** క్రీడాకారులను పోటీలలో రాణిస్తూ జాతీయ రాష్ట్రస్థాయికి ఎదగాలని కలెక్టర్ జితేష్ పాటిల్ పేర్కొన్నారు. పాల్వంచ స్టేడియంలో మంగళవారం కలెక్టర్ జిల్లాస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చాలా మంచి క్రీడాకారులు ఉన్నారని వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తానని చెప్పారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో కూడా జిల్లాకు మరింత మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ టేబల్ టెన్నిస్, షార్ట్ పుట్ లో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ పరంధామ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహేందర్, కోచ్ లు నాగేంద్ర, మల్లికార్జున్, నాగరాజు, కల్యాణ్, ప్రసాద్, గిరి, టెన్నిస్ కోచ్ డానియల్ రాంబాబు, కోచ్ రియాజ్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ నరేష్, శ్రీనివాస్, వీరన్న, ఆదినారాయణ, అనిల్, రాము, సురేష్, సుజాత, మల్లేష్, మంజు లాల్, పామర్తి శ్రీనివాస్, కృష్ణ, కావ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి క్రీడా పోటీలకు హాజరు కావడం జరిగింది.

# ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**భద్రాద్రి బ్యూరో, మహా:** భద్రాద్రి జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు బుధవారం జరగనున్న పోలింగ్ నేపథ్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను మంగళవారం జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 1200 మందితో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలలో నిరంతర నిఘా కొరకు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.



